


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

నిజామాబాద్ కామారెడ్డి



శుక్రవారం 27 డిసెంబర్ 2024 4 పేజీలు

## కామారెడ్డి జిల్లాలో
## కానిస్టేబుల్, జూనియర్ అసిస్టెంట్‌తో సహా
# ఎస్సై ఆత్మహత్య







సూర్య కామారెడ్డి

- రెండు రోజులుగా బిక్కనూరు ఎస్సై సాయికుమార్ అదృశ్యం
- పోలీసు ట్రేస్ అవుట్‌తోనే సంఘటన స్థలం గుర్తించిన పోలీసులు
- అడ్లూరు ఎల్లారెడ్డి పెద్ద చెరువులో బోటు సాయంతో మృతదేహాలను వెలికితీత

2లో

ఎస్సై, కానిస్టేబుల్‌తో పాటు జూనియర్ అసిస్టెంట్

## ఆత్మహత్య సంఘటన బాధాకరం

- ఎస్పీ సింధు శర్మ

సూర్య కామారెడ్డి

ఎస్సై, కానిస్టేబుల్ తో పాటు జూనియర్ అసిస్టెంట్ ఆత్మహత్య సంఘటన బాధాకరమని కామారెడ్డి జిల్లా ఎస్పీ సింధు శర్మ అన్నారు. కామారెడ్డి జిల్లాలో బిక్కనూరు ఎస్సై సాయికుమార్, కానిస్టేబుల్ శృతి, బిబిపేట సొసైటీ జూనియర్ అసిస్టెంట్ నిఖిల్ ఆత్మహత్య ఘటనతో కామారెడ్డి జిల్లా ఉలిక్కిపడింది. ఎస్పీ సింధు శర్మ



(మిగతా 2లో)

సంచలనం సృష్టించిన

# ముగ్గురి ఆత్మహత్య

- ఎస్సై ఆత్మహత్యతో పోలీసు వర్గాల్లో కలవరం

- అంతుచిక్కని ఆత్మహత్యల మిస్టరీ



సూర్య- కామారెడ్డి

రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించిన బిక్కనూర్ ఎస్సై సాయికుమార్, బిబిపేట్ మహిళా కానిస్టేబుల్ శృతి, సొసైటీ కంప్యూటర్ ఆపరేటర్ నిఖిల్ లు బుధవారం రాత్రి సదాశివ్ నగర్ మండలంలోని అడ్లూరు ఎల్లారెడ్డి గ్రామ శివారులో ఉన్న పెద్ద చెరువులో ఆత్మహత్య చేసుకోవడం రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించింది. కాగా బుధవారం రాత్రి కానిస్టేబుల్ శృతి (33) కంప్యూటర్ ఆపరేటర్ నిఖిల్ (29) ల మృతదేహాలను బయటకు తీసిన గజ ఈతగాళ్లు గురువారం ఎస్సై సాయి కుమార్ మృతదేహాన్ని బయటకు తీశారు. బుధవారం కానిస్టేబుల్ శృతి కంప్యూటర్ ఆపరేటర్ నిఖిల్ లు కలిసి ఎస్సై సాయికుమార్ సొంత కారులో వెళ్లినట్లు పలువురు చర్చించుకుంటున్నారు. గాంధారి మండలానికి చెందిన కానిస్టేబుల్ శృతి డ్యూటీ ముగిసినప్పటికీ ఇంటికి రాకపోవడంతో కుటుంబీకులు

(మిగతా 2లో)

పేదలకు అందుబాటులోకి

# మెరుగైన వైద్య సేవలు

- విద్యా, వైద్యం, సాగు, తాగునీటి రంగాలకు ప్రాధాన్యత
- ప్రభుత్వ సలహాదారు పోచారం శ్రీనివాస్ రెడ్డి వెల్లడి
- కలెక్టర్ తో కలిసి చందూర్ లో పీ.హెచ్.సీ నిర్మాణానికి శంకుస్థాపన
- స్థల దాతలకు ఘనంగా సత్కారం

సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి

సమాజంలోని పేద, బడుగు, బలహీన వర్గాలకు పైసా ఖర్చు లేకుండా మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి తేవడమే లక్ష్యంగా పని చేస్తున్నామని రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారు, బాన్సువాడ శాసన సభ్యులు పోచారం శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. నిజామాబాద్ జిల్లా బాన్సువాడ నియోజకవర్గంలోని చందూర్ మండల కేంద్రంలో రూ. 1.44 కోట్ల నిధులతో చేపట్టనున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణానికి పోచారం శ్రీనివాస్ రెడ్డి బుధవారం జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, రాష్ట్ర ఆగ్రోస్ ఇండస్ట్రీస్ కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాలరాజు తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో

(మిగతా 2లో)



# కామారెడ్డి జిల్లాలో కానిస్టేబుల్, జూనియర్ అసిస్టెంట్‌తో సహా ఎస్ఐ ఆత్మహత్య

**సూర్య కామారెడ్డి**

ఓఎస్ఐ, ఓ మహిళ కానిస్టేబుల్, తోపాటు ఆపరేటర్ ఆత్మ హత్య ఘటన కామారెడ్డి జిల్లాలో కలకలం రేపుతుంది. కామారెడ్డి జిల్లా బిక్కనూరు ఎస్సైగా పనిచేస్తున్న సాయికుమార్(31) బీబీపేట పోలీస్ స్టేషన్లో మహిళా కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న శృతి (30) బిబిపేట సొసైటీలో ఆపరేటర్ గా పనిచేస్తున్న నిఖిల్ (28) సదాశివనగర్ మండలం ఆడ్లూరు ఎల్లారెడ్డి పెద్ద చెరువులో పడి మృతి చెందారు.ఎస్సై సాయికుమార్ కారుతో పాటు సెల్ ఫోన్లు లభించాయి. బోటు సాయంతో గజ ఈత గాళ్లు శవాలను అర్ధరాత్రి ఒంటిగంట ప్రాంతంలో మహిళా కానిస్టే బుల్ శృతితో పాటు నిఖిల్ మృతదేహాలు లభించాయి. ఉదయం 8 గంటల ప్రాంతంలో ఎస్ఐ సాయికుమార్ మృతదేహం కూడా లభించడంతో పోలీసులు ఊపిరి పీల్చుకున్నారు. ఎస్సైతో పాటు ఆపరేటర్ లు కారులో రాగ మహిళా కానిస్టేబుల్ శృతి ఒంటరిగా వచ్చిందా లేక వారితో వచ్చిందా అనే తెలియాల్సి ఉంది. శృతి చెరువులో దూకి ఆత్మహత్య చేసుకుంటానని చెప్పి దూకడంతోనే ఆమెను రక్షించేందుకు వెళ్లిన ఎస్సై సాయికుమార్ తో పాటు ఆపరేటర్ నిఖిల్ రక్షించేందుకు వెళ్లి మృతి చెందినట్లు తెలుస్తోంది. రెండు రోజులుగా ఎస్సై మహిళా కానిస్టేబుల్ లేకపోవడం పోలీసులకు సవాల్ గా మారింది.

రెండు రోజులుగా పోలీసులు ఆప్ ట్రే స్సింగ్ కోసం ప్రయత్నించగా బుధవారం రాత్రి సిగ్నల్ ఎక్కడ బంద్ అయ్యాయని చూడగా అడ్లూర్ ఎల్లారెడ్డి పెద్ద చెరువు కట్టపై రెండు సెల్ ఫోన్లు లభించడంతో పాటు చెప్పులు ఎస్సై సాయికుమార్ కారు లభించినట్లు తెలుస్తుంది. ఈ విషయం ఎస్పీ సింధు శర్మకు తెలియడంతో సంఘటన స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు. పెద్ద చెరువు కావడంతో పాటు నీరు నిండుగా ఉండడంతో వెతికెందుకు గజఈతగాల్లను తెప్పించారు. బోటు సాయంతో శవాలను వెతికి బయటకు తీశారు. మృతదేహాలను కామారెడ్డి ఏరియా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. గురువారం ఉదయం ముగ్గురు మృతదేహాలను పోస్టుమార్టం నిర్వహించి వారి గ్రామాలకు తరలించారు. గురువారం ఉదయం నుండి అడిషనల్ ఎస్పీ నరసింహారెడ్డి దగ్గరుండి పోస్టుమార్టం పూర్తి అయ్యేవరకు ఆస్పత్రిలోనే ఉండి పర్యవేక్షించారు. అనంతరం వారి వారి స్వ గ్రామాలకు మృతదేహాలను తరలించారు. ఎస్ఐ సాయికుమార్, మహిళా కానిస్టేబుల్ శృతి అధికార లాంచనాలతో అంత్యక్రియలు పూర్తయ్యాయి. రాత్రి సంఘటన స్థలంలో అడిషనల్ ఎస్పీ నర్సింహారెడ్డి డి.ఎస్.పి నాగేశ్వరరావు సిఐలు రామన్, చంద్రశేఖర్ రెడ్డి, శ్రీనివాస్, ఎస్సైలు పోలీస్ సిబ్బంది అడ్లూరు ఎల్లారెడ్డి



పెద్ద చెరువు వద్ద ఉన్నారు. సదాశివనగర్ పోలీసులు కేసు నమోదు చేసుకుని ప్రాథమిక దర్యాప్తు ప్రారంభించారు.

**కామారెడ్డి జనరల్ ఆసుపత్రికి భారీగా తరలివచ్చిన మృతుల బంధువులు కుటుంబ సభ్యులు**

ఎస్సై సాయికుమార్ తో పాటు కానిస్టేబుల్ స్మృతి సొసైటీ ఆపరేటర్ నిఖిల్ మృతదేహాలను జిల్లా జనరల్ ఆసుపత్రికి తరలించడంతో జిల్లా నలు మూలల నుంచి పోలీసు బలగాలతో పాటు కుటుంబ సభ్యులు బంధువులు భారీగా తరలి వచ్చారు. ఉదయం నుండి జిల్లా ఆస్పత్రి ప్రాంగణము క్రిక్కిరిసిపోయింది. కుటుంబ సభ్యుల, బంధువుల రోధనలు, వర్ణనాతీతం. జిల్లాలోని కామారెడ్డి బాన్సువాడ ఎల్లారెడ్డి డిఎస్పి లతో పాటు సి ఐ లు,ఎస్ఐలు,భారీ గా పోలీసు బలగాలు మొహరించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు ముందస్తు భారీ బందోబస్తు నిర్వహించారు. పోలీసుల భారీ బందోబస్తు మధ్యనే మృతదేహాలను పోస్టుమార్టం నిర్వహించి వారి కుటుంబ సభ్యులకు ప్రత్యేక వాహనంలో స్వగ్రామాలకు తరలించారు. గురువారం మధ్యాహ్నం రెండు గంటల వరకు పోస్టుమార్టం నిర్వహించి మృతదేహాలను ప్రత్యేక వాహనాలలో పోలీసుల బందోబస్తు మధ్య మృతుల స్వగ్రామాలకు తరలించారు.అనంతరం మృతులా అంత్యక్రియలు పూర్తి చేశారు.







## ఎస్సై, కానిస్టేబుల్ తో పాటు జూనియర్ అసిస్టెంట్ ఆత్మహత్య సంఘటన బాధాకరం

(మొదటి పేజీ తరువాయి)

ఘటన స్థలానికి చేరుకొని ముగ్గురి ఆత్మ హత్యల పై ఆరా తీస్తున్నారు. బుధవారం రాత్రి శృతి, నిఖిల్ మృతదేహాలను చెరువుల నుండి తీసినప్పటికీ, ఎస్సై సాయికుమార్ మృతదేహం ఆచూకీ లభించలేదు. గురువారం ఉదయం గజ ఈతగాలతో గాలించగా శవం లభ్యమైంది. అనంతరం ఏరియా ఆసుపత్రికి పోస్టుమార్టం నిమిత్తం ముగ్గురు మృతదేహాలను తరలించారు. ఆసుపత్రిలో శవాన్ని పరిశీలించిన ఎస్పీ సింధు శర్మ మాట్లాడుతూ, ఆత్మహత్యలకు గల కారణాలు ఇప్పుడే చెప్పలేమని పూర్తిగా విచారించి పోస్టుమార్టం నివేదిక ఆధారంగా తెలుపుతామని అన్నారు .బిక్కనూర్ ఎస్సై సాయి కుమార్, కానిస్టేబుల్ శ్రుతి, జూనియర్ అసిస్టెంట్ నిఖిల్ ఆత్మహత్యల పై జిల్లా ఎస్పీ సింధు శర్మ స్పందించారు. ముగ్గురి ఆత్మహత్య అనుకోని ఘటనగా తెలిపారు. బుధవారం సాయంత్రం నుంచి ముగ్గురు కనిపించడం లేదని తెలిసినప్పటి నుంచి ఫోన్ ట్రేసింగ్ ద్వారా గుర్తించామన్నారు. రాత్రి శ్రుతి, నిఖిల్ మృతదేహాలు లభ్యమవగా గురువారం ఉదయం ఎస్సై మృతదేహం లభించిందన్నారు. ఆత్మహత్యకు గల కారణాలు ఇప్పుడే చెప్పలేమన్నారు.పోస్టుమార్టం నివేదిక ఆధారంగా వివరాలు వెల్లడిస్తామన్నారు. కుటుంబ సభ్యుల ద్వారా వివరాలు సేకరిస్తామన్నారు. మరోవైపు ఎస్సై సాయి కుమార్, కానిస్టేబుల్ శృతి, జూనియర్ అసిస్టెంట్ నిఖిల్ మృతదేహాలకు జిల్లా ఆస్పత్రిలో పోస్టుమార్టం గురువారం మధ్యాహ్నం నిర్వహించారు. జిల్లా ఎస్పీ సింధూశర్మ ఆస్పత్రికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. అడిషనల్ ఎస్పీ నర్సింహారెడ్డి పోస్టుమార్టం పూర్తయి మృతదేహాలను తరలించే వరకు ఆసుపత్రి వద్దే ఉన్నారు. బిబిపేట కానిస్టేబుల్ శ్రుతి, బిబిపేట సొసైటీ జూనియర్ అసిస్టెంట్ నిఖిల్, బిక్కనూర్ ఎస్సై సాయికుమార్ మృతదేహాలకు పోస్టుమార్టం మధ్యాహ్నం పూర్తయ్యాయి. ముగ్గురు మృతదేహాలను వారి స్వగ్రామాలకు ప్రత్యేక అంబులెన్స్ లో పోలీసులు తరలించారు.

# సంచలనం సృష్టించిన ముగ్గురి ఆత్మహత్య

(మొదటి పేజీ తరువాయి)

ఫోన్ చేయగా ఫోన్ స్విచ్ ఆఫ్ వచ్చింది. దీంతో శృతి కుటుంబీకులు ఫిర్యాదు చేయడంతో పోలీసులు కానిస్టేబుల్ శృతి తో పాటు ఎస్సై సాయి కుమార్ ఫోన్ స్విచ్ ఆఫ్ రావడంతో ఫోన్ సిగ్నల్ ద్వారా ట్రాప్ చేయగా అడ్లురు ఎల్లారెడ్డి చెరువు ప్రాంతంలో ఉన్నట్లు గుర్తించి పోలీసులు చేరుకోగా అప్పటికే ఎస్సై కి సంబంధించిన కారు, చెప్పులు లభించడంతో పోలీస్ సిబ్బంది, గజ ఈతగాళ్లు ఫడ్ లైట్ల సహాయంతో గాలింపు చర్యలు చేపట్టారు. దీంతో రాత్రి శృతి, నిఖిల్ మృతదేహాలను వెలికితీయగా, ఎస్సై సాయికుమార్ మృతదేహం కోసం గాలించిన రాత్రి వాతావరణం అనుకూలించకపోవడంతో గురువారం ఉదయం గాలింపు చర్యలు చేపట్టగా ఎస్సై మృతదేహం లభించింది. కాగా ముగ్గురు మృతి చెందడానికి కారణాలను వివిధ కోణాలలో విచారిస్తున్నామని, పోస్టుమార్టం రిపోర్ట్ ఆధారంగా దర్యాప్తు చేస్తామని ఎస్పీ సింధు శర్మ చెప్పారు ముగ్గురు సదాశివ్ నగర్ మండల ంలోని అడ్లూరు ఎల్లారెడ్డి చెరువులో ఆత్మహ త్యలకు పాల్పడడం వెనుక ఏదైనా బలమైన కారణాలు ఉండవచ్చని అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. కాగా ముగ్గురు ఆత్మహత్య లకు పాల్పడడం మిస్టరీగా మారింది. ఎస్సై సాయి కుమార్ కు భార్య ఒక కుమారుడు ఉండగా, ప్రస్తుతం సాయికుమార్ భార్య గర్భవతిగా ఉంది. కానిస్టేబుల్ శృతి గతంలో వివాహం చేసుకొని విడాకులు తీసుకుంది. నిఖిల్ కు మాత్రం ఇంతవ రకు ఇంకా పెళ్లి కాలేదు. ఎస్సై, కానిస్టేబుల్ ఆత్మహత్య కేసు కావడంతో పోలీసులు అన్ని కోణాలలో విచారణ జరిపిన తర్వాతే పూర్తి వివరాలు తెలిసే అవకాశం ఉంది. ఏది ఏమైనా ముగ్గురి ఆత్మహత్య వ్యవహారం జిల్లా పోలీసులలో కలకలం రేపింది

## లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందించిన అర్బన్ ఎమ్మెల్యే

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

సుభాష్ నగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా లిఅర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ హాజరు కావడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు నియోజకవర్గం లో వివిధ అనారోగ్యంతో బాధపడ్డ కుటుంబాలకు ఆర్థిక భరోసా కోసం సీఎం సహానిధి ధ్వరా 132 మంది లబ్దిదారులకు 30,50,600 రూపాయల సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందించడం జరిగిందన్నారు. భాదితుల నుండి వస్తున్నా దరఖాస్తులు పరిశీలించి ఎటువంటి జాప్యం లేకుండా సీఎం సహాయ నిధికి వెంటనే పంపడం జరుగుతున్నా రాష్ట్ర ప్రభుత్వం చెక్కుల జారీ విషయంలో కొంత జాప్యం కారణంగా మరియు బాధితులు దరఖాస్తు చేసుకున్న మొత్తంలో 15% నుండి 20% వరకే చెల్లిస్తున్న కారణంగా పేద మధ్యతరగతి బాధిత కుటుంబాలకు చికిత్స ఖర్చు ఆర్థిక భారంగా మారుతుందన్నారు. జరిగిన శీతాకాల అసెంబ్లీ సమావేశాల్లో ముఖ్యమంత్రి గారిని నేరుగా కలిసిన సమయంలో సీఎంఆర్ఎఫ్ చెక్కుల జాప్యం, దరఖాస్తు చేసుకున్న మొత్తంలో 50% చెల్లించే బాధ్యత తీసుకోవాల్సిందిగా కోరినట్లు తెలిపారు. నియోజకవర్గం ప్రజలకు నాణ్యమైన విద్య %డ% వైద్యం అందించడమే మొదటి లక్ష్యం అని రాబోయే రోజుల్లో నిజామాబాదు ప్రభుత్వం హాస్పిటల్ ను అదునాతన సౌకర్యాలతో నియోజకవర్గ ప్రజలకు మెరుగైన వైద్యం అందించేల కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి కార్పొరేటర్లు, మండల అధ్యక్షులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# పేదలకు అందుబాటులోకి మెరుగైన వైద్య సేవలు

(మొదటి పేజీ తరువాయి)

పోచారం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, విద్య, వైద్యం, సాగు, తాగునీరు, రవాణా, విద్యుత్ సరఫరా వంటి వసతుల కల్పనకు అధిక ప్రాధా న్యత ఇస్తున్నామని అన్నారు. ఇందులో భాగంగానే నియోజకవర్గంలోని నస్రుల్లాబాద్, చందూర్ మండల కేంద్రాలకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను మంజూరు చేయించామని తెలిపారు. నిజానికి ఏడాది క్రితమే చందూర్ కు పీ.హెచ్.సీ మంజూరైనప్పటికీ, స్థలం అందుబాటులో లేకపోవడంతో జాప్యం జరిగిందన్నారు. ఈ క్రమంలో స్థానికులైన చంద్రావతి-విద్యాసాగర్ దంపతులు ముందుకు వచ్చి స్వర్గీయ సుబ్బారావు పేరిట స్థలాన్ని దానం చేయడంతో పి హెచ్ సి నిర్మాణానికి మార్గం సుగమం అయ్యిందన్నారు. ప్రజల కు ఉచిత వైద్య సేవలు అందుబాటులోకి రావాలనే సదాశయంతో సుమారు కోటి రూపాయల విలువ చేసే భూమిని అందించి తమ దాతృత్వాన్ని చాటుకున్నారని కొనియాడిన పోచారం, స్థల దాతలైన చంద్రావతి విద్యాసాగర్ దంపతులను స్థానికులతో కలిసి ఘనంగా సత్కరించారు. ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి స్వర్గీయ సుబ్బారావు పేరిట నామకరణం చేయడం జరుగుతుందని ప్రకటించారు. బాన్సువాడ నియోజకవర్గంలోని మోస్రా, హనుమాజీపేట్, పోతంగల్, రుద్రూర్ లలో ఇదివరకే పీహెచ్సీలు ఉండగా, కొత్తగా నస్రుల్లా బాద్, చందూర్ లకు మంజూరు చేయించామన్నారు. పేదలకు నాణ్యమైన వైద్య సేవలు అందాలనే లక్ష్యంతో అన్ని మండల కేంద్రాలు, ఆయా గ్రామాలలో పీ.హెచ్.సీలు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు, ఆరోగ్య ఉపకేంద్రాలను అందుబాటులోకి తెచ్చామన్నారు. బాన్సువాడలో 100 పడకల ఆసుపత్రి భవనం స్థానంలో నూతన భవన సముదాయం నిర్మాణానికి 37 కోట్ల రూపాయలను ఖర్చు చేస్తున్నామని, దీనితో పాటు మరో వంద పథకాలతో మాతాశిశు ఆసుపత్రిని మంజూరు చేయించామని వివరించారు. వర్ని మండల కేంద్రంలో రూ. 13 కోట్లతో చేపట్టిన 30 పడకల ఆసుపత్రి నూతన భవన నిర్మాణం పనులు దాదాపుగా పూర్తయ్యా యని, త్వరలోనే దీనిని ప్రారంభించడం జరుగు తుం దన్నారు. కోటగిరిలోని 10 పడకల ఆసుపత్రిని 50 పడకల స్థాయికి పెంచడం జరిగి ంద ని, అవసరమైన అన్ని గ్రామాలలో పల్లె దవాఖా నాలు, బస్తీ దవాఖానాలు, హెల్త్ సబ్ సెంటర్లను ఏర్పాటు చేయిస్తున్నామని చెప్పారు. ప్రభుత్వ పరంగా అవసరమైన అన్ని మౌలిక వసతులు, సదుపాయాలు కల్పించడం తమ బాధ్యత అని, అయితే వైద్యులు, సిబ్బంది ప్రజలకు అంకితభావంతో సేవలందించినప్పుడే పేదలకు ఉచితంగా మెరుగైన వైద్యం అందుతు ందని, ప్రభుత్వ లక్ష్యం నెరవేరుతుందని పోచారం సూచించారు. విద్య, వైద్యంతో పాటు సెగ్మెంట్లో సాగునీటి రంగానికి పెద్దపీట వేశామన్నారు. ఈ కార్యక్రమంలో బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో, జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారిణి డాక్టర్ రాజశ్రీ, పంచాయతీరాజ్ ఈ.ఈ శంకర్, ఎంపీడీఓ నీలావతి, మార్కెట్ కమిటీ చైర్మన్ సురేష్, మాజీ ఎంపిపి లావణ్య, మాజీ జెడ్పిటీసీ అంబర్ సింగ్, మాజీ సర్పంచ్ సాయిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఆగని పోరాటం... అలుపెరుగని ఆరాటం...

## -18 నెలలుగా కొనసాగుతున్న వైనం.. - అధికారులకు నాయకులకు వినతి పత్రాలు..
## - వారసుల ఉద్యోగాల కోసం వీఆర్‌ఏల ప్రయత్నాలు.- ప్రజా ప్రభుత్వం పైనే ఆశలు..

**సూర్య, నిజామాబాద్ బ్యూరో**



గత ప్రభుత్వం చేసిన తప్పుకు ప్రస్తుత పూర్వ వీఆర్ఏ లు శిక్ష అనుభవిస్తున్నారని చెప్పొచ్చు. 18 నెలలుగా అలుపెరుగని పోరాటంతో ముందుకు సాగుతున్నారు. కాంగ్రెస్ బిజెపి సిపిఎం పార్టీలకు చెందిన ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు మంత్రులతో పాటు డిప్యూటీ సీఎం లను కలిసి తమ గోడును వెల్లబోసుకుంటున్నారు. అంతటితో ఆగకుండా సంబంధిత సీసీఎల్ఏ ఉన్నత స్థాయి అధికారులను సైతం కలిసి రాష్ట్రంలోని ఆయా జిల్లాల కలెక్టర్లు, ఆర్డీవోలు, ఎమ్మార్వోలకు వినతి పత్రాలు అందజేస్తూ తమ మనవులను తెలియ జేస్తున్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం వీఆర్ఏ లకు పదోన్నతుల విషయమై తీసుకొచ్చిన జీవో 81 85 ద్వారా రెండు వర్గాలుగా చీలిపోయారు. 55 టు 61 లోపు వీఆర్ఏలు, 61 సంవత్సరాల పైబడిన వీఆర్ఏలను వేరు చేస్తూ ఉద్యోగాల భర్తీకి హామీ ఇచ్చారు. వయస్సు పైబడిన వారసులకు ఉద్యోగాలు కల్పిస్తామని ఆశ చూపడంతో ఉద్యోగాలను కొనసాగిస్తున్నారు. ఇంతలో ప్రభుత్వం మారిపోయింది. అయితే కాంగ్రెస్ ప్రజా పాలన ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. కానీ వీఆర్ఏల సమస్య అలాగే మిగిలిపోయింది. వయస్సు పైబడిన పూర్వ వీఆర్ఏలు ఎలాంటి ఆదాయం పొందకుండానే రిటైర్మెంట్ అయిపోతున్నారు. మరికొందరు ఉద్యోగ భద్రత లేక మనస్థాపనతో ఆత్మహత్యలు చేసుకున్న సందర్భాలు ఉన్నాయి. కాగా గత 18 నెలలుగా వీఆర్ఏలు వారి వారసులు ఉద్యోగాల కోసం అలుపెరుగని పోరాటం చేస్తూనే ఉన్నారు. ప్రజా ప్రభుత్వం పై గంపెడు ఆశలు పెట్టుకున్నారు. వీఆర్ఏలు కొన్ని సంవత్సరాలుగా పోరాటం చేసి పదోన్నతులు పొందినప్పటికీ సరియైన న్యాయం జరగలేదని పేర్కొంటున్నారు. పోరాట సమయంలో ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సైతం వీఆర్ఏల సమస్యల పరిష్కారం కోసం హామీ ఇచ్చిన సందర్భాలు ఉన్నాయి. వారు చేస్తున్న న్యాయమైన పోరాటానికి పూర్తి మద్దతు తెలియజేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే తప్పనిసరిగా వీఆర్ఏల వారసులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని హామీ ఇచ్చిన సందర్భాలు సైతం లేకపోలేవు. దీంతో పూర్వ వీఆర్ఏలు రాష్ట్రంలోని 33 జిల్లాలలో ఉన్నతమైన అధికారులను కలుస్తూ సమస్యలను వివరిస్తున్నారు. అంతేకాకుండా ప్రతి నియోజకవర్గంలోని ఎమ్మెల్యేలను కలుస్తూ తమ గోడును వెల్లబోసుకుంటున్నారు. రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, మంత్రులు సీతక్క, జూపల్లి కృష్ణారావు, పొన్నం ప్రభాకర్, ఉత్తంకుమార్ రెడ్డిలతో పాటు డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క ను కలిసి తాము ఎదుర్కొంటున్న పరిస్థితులను వినతి పత్రాల ద్వారా తెలియజేశారు. ఎలాగైనా వయస్సు పైబడి ఎలాంటి ప్రయోజనాలు పొందకుండా రిటైర్ అయిన వీఆర్ఏ వారసులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని వేడుకుంటున్నారు. మరి న్యాయమైన డిమాండ్ల సాధన కోసం పోరాడుతున్న పూర్వ వీఆర్ఏల భవితవ్యం త్వరలో తేలనుంది. ప్రభుత్వ నిర్ణయం కొరకు వేచి చూడాల్సిందే.



## ఆత్మహత్యలు సమస్యలకు పరిష్కారం కాదు

**సూర్య- బిక్కనూర్**



ఆత్మహత్యలు సమస్యలను పరిష్కరిం చవని, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ చెప్పారు. గురువారం మండల ఎస్సై సాయికుమార్, కానిస్టేబుల్ శ్రుతి,కంప్యూటర్ ఆపరేటర్ నిఖిల్ కుటుం బాలను షబ్బీర్ అలీ పరామర్శించారు. ఈ సందర్భంగా ఎస్సై సాయికుమార్ మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.నిఖిల్ కుటుంబానికి తక్షణ సహాయం కింద పదివేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. అనంతరం ముగ్గురి ఆత్మ హత్యలపైపోలీసు ఉన్నత అధికారులతో సమాచారం తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ప్రభుత్వ సలహాదారు షబ్బీర్అలీ మాట్లాడుతూ అడ్లూర్ ఎల్లారెడ్డి చెరువులో ముగ్గురు మృతి చాలా బాధాకరమని,ఆత్మహత్యలు సమస్యలకు పరిష్కారం కావన్నారు.ఎస్సై సాయికుమార్ కు పోలీస్ శాఖలో మంచి పేరుందని ఆయన ఆత్మహత్య చేసుకోవడం బాధాకరమన్నారు. సాయి కుమార్ భార్య బీఈడీ చేసినందున ఆమెకు ఉద్యోగం వచ్చేలా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానన్నారు.కానిస్టేబుల్ కుటుంబంలో కూడా ఒకరికి ఉద్యోగం వచ్చేలా ప్రయత్నం చేస్తానని హామీ ఇచ్చారు.విచారణ అనంతరం నిఖిల్ కుటుంబానికి న్యాయం జరిగేలా చూస్తా అన్నారు. షబ్బీర్ అలీ వెంట టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బద్దం ఇంద్రకరణ్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి, డి.ఎస్.పి నాగేశ్వరరావు, పట్టణ సీఐ చంద్రశేఖర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు బాల్యాల సుదర్శన్, పండ్ల రాజు పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

**సూర్య ఇందూరు**




లయన్స్ క్లబ్ ఆఫ్ ఇందూర్ ఆధ్వ ర్యంలో గురువారం నిజామాబాదు నగ రంలోని రెడ్ క్రాస్ లో రక్తదాన శిబిరం నిర్వహించారు.. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ సభ్యులు రక్త దానం చేశారు..అనంతరం లయన్స్ క్లబ్ ఆఫ్ ఇందూర్ అధ్యక్షులు అబ్బా యి లింబాద్రి మాట్లాడుతూ రక్తదానం ప్రాణదా నమని అన్నారు.రక్తదానం విషయంలో ఉన్న అపోహలను నమ్మవద్దని రక్తదానం చేసే వారు మరింత ఆరోగ్యవంతులవుతారని ఆయన పేర్కొ న్నారు.రక్తదానం చేయడానికి ప్రతి ఒక్కరూ ముందుకు రావాలన్నారు. .రక్తదానం వల్ల ఎంతో మందికి అత్య వసర సమయాల్లో ప్రాణదానం చేసినవారవుతారన్నారు..రక్తం ప్రాధాన్యత తెలిసి లయన్స్ క్లబ్ ఆద్వర్యంలో తరచూ రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు.కార్యక్రమంలో ప్రోగ్రామ్ చైర్మెన్ పి.శ్రీనివాస్,లయన్స్ క్లబ్ పూర్వాధ్యక్షులు ఇరుమల శివలింగం,చింతల గంగాదాస్,కోశాధికారి పి.రాఘవేందర్,సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు

## షబ్బీర్ అలీ చేతులమీదుగా సీఎంఆర్ ఆఫ్ చేక్కుల పంపిణీ

**సూర్య కామారెడ్డి**



రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ గురువారం రోజున 16 లక్షల రూపాయల వరకు 26 చెక్కులను పంపిణీ చేశారు. కామారెడ్డి పట్టణంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో ప్రభుత్వ సలహాదారు మొహమ్మద్ అలీ షబ్బీర్ కామారెడ్డి నియోజకవర్గానికి చెందిన లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి 26 చెక్కులను దాదాపు 16 లక్షల రూపాయలు లబ్దిదారులకు పంపిణి చేశారు.ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూగత ప్రభుత్వ హయాంలో పెండింగ్ లో ఉన్న సిఎంఆర్ఎఫ్ ఫైళ్లను ముఖ్యమంత్రితో మాట్లాడి కామారెడ్డి నియోజక వర్గంలో ఈరోజు దాదాపు 26 మందికి సీఎం సహాయ నిధి నుండి నిధులు మంజూరు చేయించడం జరిగింది అన్నారు.అనారోగ్యంతో అప్పుల పాలైన వారికి సీఎంఆర్ఎఫ్ చెక్కులు ఎంతో కొంత ఊరట కలిగిస్తాయి అన్నారు. పేదలకు సహాయంగా అండగా నియోజకవర్గం ప్రజల మంచి మాత్రమే కోరుకుంటా మన్నారు. ఎల్ఓసి సరైన సమయంలో అందక ఎంతోమంది సరైన పత్రాలు సమయానికి అందక ఇబ్బంది పడుతున్నారు.సమగ్ర సర్వే అనంతరం డిజిటల్ హెల్త్ కార్డు అందించి 10 లక్షల వరకు నిమ్స్ ఆస్పత్రిలో ఉచిత వైద్యం అందిస్తామన్నారు.

## జన్మదిన వేడుకల్లో పాల్గొన్న రూరల్ ఎమ్మెల్యే

**సూర్య నిజామాబాద్ రూరల్:**




ఇందల్వాయి మండల అధ్యక్షుడు నవీన్ గౌడ్ జన్మదిన వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు నిజామాబాద్ రూరల్ క్యాంప్ కార్యాలయంలో నవీన్ గౌడ్ జన్మదిన వేడుకలు జరుపుకోవాలని ఈ కార్యక్రమానికి రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతి రెడ్డి పాల్గొని నవీన్ కు సన్మానించి కేక్ కట్ చేసి కార్యక్రమాన్ని నిర్వహించారు.ఎమ్మెల్యేతో పాటు మండల నాయకులు పాల్గొన్నారు.

## రెండవ వారం జోరుగా కొనసాగిన సంత

**సూర్య రెంజిల్ :**



మండల కేంద్రంలో గత గురువారం ప్రారంభించిన సంత రెండవ వారం కూడా జోరుగా కొనసాగింది. రెంజల్ గ్రామస్తులు ఏర్పాటుచేసిన సంత లోకి భారీగా వ్యాపారస్తులు రావడంతో, సంత కు కొనుగోలుదారులు బాగానే రావడంతో కిక్కిరిసి జోరుగా కొనసాగింది. సంతకు గ్రామస్తులతో పాటు చుట్టుప్రక్కల దూపల్లి, వీరన్న గుట్ట, దండిగుట్ట, అంబేద్కర్ నగర్ గ్రామాల నుండి ప్రజలు భారీగా తరలివచ్చి సంతలో నిత్యవసర సరుకులను, కూరగాయలను కొనుగోలు చేయడంతో భారీగానే వ్యాపారం కొనసాగిందని వ్యాపారస్తులు పేర్కొన్నారు. సంతలో ఏర్పాటు చేసిన వ్యాపారస్తులకు గ్రామ ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భోజన వ్యవస్థను ఏర్పాటు చేశారు. సంతలో ఎటువంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా పర్యవేక్షణను చేపట్టారు.

## బీజేపీ కార్యకర్తల సమావేశం

**సూర్య రాజంపేట**



కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి ఆదేశాల మేరకు రాజంపేట మండల కేంద్రంలో బీజేపీ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సంస్థాగత మార్పుల క్రమంలో 157 బూత్ అధ్యక్షుడిగా సదుల ప్రవీణ్, 158 బూత్ అధ్యక్షుడిగా కె. వంశి ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ కుంటా లక్ష్మారెడ్డి, రాజంపేట మండల అధ్యక్షుడు పిట్ల శ్రీనివాస్‌లు నూతన బూత్ అధ్యక్షులను సన్మానించారు..

## న్యాయవాదులు ఇ ఫైలింగ్ నమోదు చేసకోవాలి

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిది**

నిజామాబాద్ బార్ అసోసియేషన్ లో సభ్యులుగా ఉన్న జిల్లా న్యాయవాదులు ఇ ఫైలింగ్ చేసుకోవాలని బార్ అధ్యక్షుడు మల్లెపూల జగన్ మోహన్ గౌడ్ కోరారు.భారత సుప్రీంకోర్టు ఉత్తర్వుల మేరకు ఇ కోర్టు వెబ్ సైట్ లో పేరు నమోదు చేసుకుని వెబ్ సైట్ లోనే సివిల్ దావాలు, క్రిమినల్ కేసులలో బెయిలు దరఖాస్తులు చేసుకోవడానికి వీలు అవుతుందని ఆయన తెలిపారు. దరఖాస్తులు జిల్లా కోర్ట ఆవరణంలో ఉన్న ఇ కోర్టు సర్వీసెస్ ఆన్ లైన్ పోర్టల్ లో నే తెలంగాణ బర్ కౌన్సెల్ సర్టిఫికెట్ ఆఫ్ ప్రాక్టీస్ ఆధార్అడ్రస్ ప్రూఫ్ ఫోటో తోపాటు న్యాయవాదులు ప్రమాణం చేసి నమోదుకు అవకాశం ఉందని అన్నారు.ప్రతి న్యాయవాది ఇ పోర్టల్ ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు రాష్ట్ర హై కోర్టు ఆదేశం మేరకు జనవరి 15 లోగా న్యాయవాదులు అందరు తప్పక ఈ ఫైల్లింగ్ చేసుకోవాలని సూచించారు. అట్లాగే బార్ కౌన్సిల్ ఆఫ్ తెలంగాణ ఆదేశం మేరకు న్యాయవాదులందరూ డిసెంబర్ 31 లోపు సర్టిఫికెట్ ఆఫ్ ప్రాక్టీస్ రెన్యువల్ సంబంధిత సర్టిఫికెట్లతో అప్లికేషన్లు బార్ కౌన్సిల్లో దరఖాస్తు చేసుకోవాలని న్యాయవాదులు అందరు తప్పక తమ వృత్తి నిర్వహణ సర్టిఫికెట్లను పొందాలని కోరారు.

## గుండెపోటుతో మృతి చెందిన కుటుంబాన్ని ప్రమర్శించిన ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ

**సూర్య కామారెడ్డి**



కామారెడ్డి పట్టణంలోని సైలని బాబా కాలనీలో కాంగ్రెస్ కార్యకర్త సోదరుడు గుండెపోటుతో సౌదీలో మృతి చెందడం తో వారి కుటుంబానికి పరామర్శిం చిన ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ మృతదేహాన్ని గల్ఫ్ దేశం నుండి అధికారులతో మాట్లాడి స్వదేశానికి తీసుకురావడం జరిగింది . గురువారం రోజున మృతదేహం కుటుంబ సభ్యులకు అప్పగించడం జరిగిందిమృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించిన షబ్బీర్ అలీ మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత ప్రభుత్వం నుండి గల్ఫ్ బాధితులకు కేటాయించిన నిధుల ద్వారా కుటుంబానికి ఆర్థిక సాయం చేసి ఆదుకుంటామన్నారు. గ్రంథాలయ చైర్మన్ కాంగ్రెస్ నాయకులు పట్టణ అధ్యక్షులు పండ్ల రాజు మండల అధ్యక్షులు గూడెం శ్రీనివాస్ రెడ్డి కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆలయ భూమిని కబ్జా చేశారు..

## - కబ్జా నుంచి విడిపియ్యాలని ప్రజావాణిలో ఫిర్యాదు

**సూర్య నిజామాబాద్ రూరల్**

నిజామాబాద్ రూరల్ మండలంలోని కాలూర్, కొండూర్ శివారులోని నల్ల పోచమ్మ (కురుమ శంకర్ ఆలయం) ఆలయానికి చెందిన భూమి కబ్జాకు గురైంది. నిజామాబాద్ కు చెందిన అధికార కాంగ్రెస్ పార్టీకి చెందిన ఆకుల రాఘవేంధర్ (మాజీ ఎమ్మెల్సీ భర్త), గడీల రాములు (మాజీ ఒలంపిక్ సంఘం ప్రెసిడెంట్) కబ్జా చేశారని గ్రామస్థులు ఫ్లెక్సీ ఏర్పాటు చేశారు. ఆలయం వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ నాయకులు అగ్గు భోజన్న విలేకరులతో మాట్లాడుతూ సర్వే నెంబరు 109 లో 12 ఎకారాల 13 గుంటలు వ్యవసాయ భూమి ఉందన్నారు. అందులో 33 గుంటలు గత కొన్ని సంవత్సరాలుగా నల్ల పోచమ్మ ఆలయానికి కేటాయించారని తెలిపారు. సంబంధిత 33 గుంటల భూమిని ఆకుల రాఘవేంధర్, గడీల రాములు ఇద్దరూ కలిసి చెరోసగం కబ్జా చేశారని తెలిపారు. ధరణి పోర్టల్ వచ్చేసరికి సంబంధిత భూమిపై ఎవరికీ హక్కులు లేవని ఇద్దరు నాయకులు వాటిని తమ పేర్లపై మార్పించుకుని కబ్జా చేశారని చెప్పారు. సంబంధిత భూమిని కబ్జా నుంచి వడిపించాలని అధికారులను కోరారు. ఇప్పటికే ప్రజావాణిలో ఫిర్యాదు చేశామని, భూమి కోసం రెండు గ్రామాల ప్రజలు పోటారం చేస్తామని వెల్లడించారు.పార్టీ ఏదైనా,




అధికారంలో ఎవరున్నా భూకబ్జాల తీరు మాత్రం మారడం లేదు. ఏకంగా దేవాలయానికి దానం ఇచ్చిన భూమిని కబ్జా చేశారు. దీనిపై సోమవారం భూదానం చేసిన వృద్ధురాలు అంబులెన్సులో వచ్చి జిల్లా కలెక్టర్ కు ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. ఆ తరువాత అనూహ్యంగా ఫ్లెక్సీలు వెలిశాయి. మాజీ ఎమ్మెల్సీ భర్త ఆకుల రాఘవేంద్ర, జిల్లా ఒలింపిక్ సంఘం జిల్లా అధ్యక్షుడు గడిల రాములు కబ్జా చేశారని ఫ్లెక్సీ లో రాసారు. దీంతో మరోసారి భూకబ్జా ల తంతు ఎలా ఉందో నిజామాబాద్ నగరంలో వెలుగులోకి వచ్చింది.

**ఇది కథ...**

నిజామాబాద్ రూరల్ మండలంలోని కాలూర్, కొండూర్ శివారులోని నల్ల పోచమ్మ (కురుమ శంకర్ ఆలయం) ఆలయానికి చెందిన భూమి కబ్జాకు గురైంది. నిజామాబాద్ కు చెందిన అధికార కాంగ్రెస్ పార్టీకి చెందిన ఆకుల రాఘవేంధర్ (మాజీ ఎమ్మెల్సీ భర్త), గడీల రాములు (మాజీ ఒలంపిక్ సంఘం ప్రెసిడెంట్) కబ్జా చేశారని గ్రామస్థులు ఫ్లెక్సీ ఏర్పాటు చేశారు. ఆలయం వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ నాయకులు అగ్గు భోజన్న విలేకరులతో మాట్లాడుతూ సర్వే నెంబరు 109లో 12 ఎకారాల 13 గుంటలు వ్యవసాయ భూమి ఉందన్నారు. అందులో 33 గుంటలు గత కొన్ని సంవత్సరాలుగా నల్ల పోచమ్మ ఆలయానికి కేటాయించారని తెలిపారు. సంబంధిత 33 గుంటల భూమిని ఆకుల రాఘవేంధర్, గడీల రాములు ఇద్దరూ కలిసి భూమి కబ్జా చేశారని తెలిపారు. ధరణి పోర్టల్ వచ్చేసరికి సంబంధిత భూమిపై ఎవరికీ హక్కులు లేవని ఇద్దరు నాయకులు వాటిని తమ పేర్లపై మార్పించుకున్నారని తెలిపారు. ఈ భూమిని కబ్జా వ్యవహారంపై అధికారులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఇప్పటికే ప్రజావాణిలో ఫిర్యాదు చేశామని, భూమి కోసం రెండు గ్రామాల ప్రజలు పోరాటం చేయడానికి సిద్ధం గా ఉన్నామని తెలిపారు.



## 100 సంవత్సరంలోకి అడుగు పెట్టిన సిపిఐ పార్టీ - జెండా అవిష్కరించిన రాష్ట్ర నాయకులు విఎల్ నరసింహారెడ్డి

**సూర్య కామారెడ్డి**

కామారెడ్డి జిల్లా కార్యాలయం ముందు భారత కమ్యూనిస్టు పార్టీ. CPI 99 సంవత్సరాలు నుండి 100 సంవత్సరాలు కి అడుగుపెట్టిన భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ పుట్టినరోజులు ఘనంగా నిర్వహించుకున్న కామారెడ్డి జిల్లా నాయకులు.... ఈ కార్యక్రమానికి భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ రాష్ట్ర సీనియర్ నాయకులు వీఎల్ నరసింహారెడ్డి ప్రముఖ న్యాయవాది జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 1925 డిసెంబర్ 26న కాన్పూర్ లో కమ్యూనిస్టు పార్టీ పుట్టిందని ఇప్పటికీ వంద సంవత్సరాలు అడుగు పెట్టిందని వంద సంవత్సరాలు చరిత్ర కేవలం కమ్యూనిస్టు పార్టీ కె ఉందని ఆయన అన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రైతంగ సాయుధ పోరాటంలో అనేకమంది 4000 పైగా కమ్యూనిస్టు నాయకులు అమరులయ్యారని అలాగే కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో లక్షలాది ఎకరాలు భూ పంపిణీ



చేసిన చరిత్ర కేవలం కమ్యూనిస్టులు గాని నిజాం కు వ్యతిరేకంగా పోరాడి బానిస సంకెళ్లకు విముక్తి చేసుకున్నటువంటి కమ్యూనిస్టులని అనేకమంది కమ్యూనిస్టు నాయకులు త్యాగం చేయడం జరిగిందన్నారు. మన కామారెడ్డి ప్రాంతానికి చెందిన పరిహారం రంగాచారని ఆయన అన్నారు. కానీ ఇప్పుడు ఉన్నటువంటి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రైవేట్ రంగం వైపు చూస్తున్నారని ఆయన అన్నారు బ్యాంకింగ్ రంగం ఎల్ఐసి విద్యారంగం సింగరేణి విమానరంగం రవాణా రంగం వైద్యరంగం నిరుపేదల ఉపయోగపడు రంగాలన్నీ అంబానీ ఆదాని అప్పజెప్పడం జరుగుతుందని లక్షలాది కోట్ల అప్పులు చేసి భారతదేశాన్ని దోచుకుంటున్నారని నల్లధనాన్ని తీసుకురాక నోట్లు రద్దుతో ప్రజలను మధ్యతరగతి నిరుపేదలను మరి నిరుపేదలుగా కేంద్ర ప్రభుత్వము విధానాలు తీసుకొచ్చిందని రైతులకు గిట్టుబాటు ధర లేక అనేక ఆత్మహత్యల గురవుతున్నారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ సీనియర్ నాయకులు వీఎల్ నరసింహారెడ్డి ప్రముఖ న్యాయవాది మరియు సిపిఐ కామారెడ్డి జిల్లా కార్యదర్శి.ఎల్. దశరథ్ సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పి బాలరాజు జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం దేవయ్య ఎం రాజమణి బత్తుల ఈశ్వర్ ఏం మల్లేష్ జిల్లా నాయకులు పెద్ద హైదర్ హనుమాన్లు సాయిలు స్వామి జంపయ్య హైదర్ షకిల్ అజ్మత్ అశోక్ రాజిరెడ్డి ఏం లక్ష్మణ్ బీరయ్య ఆర్ లక్ష్మణ్ రాజు పెంటయ్య ఈ కార్యక్రమంలో పాల్గొన్న సిపిఐ జిల్లా నాయకులు మండల గ్రామస్థాయి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**సూర్య, బీర్కూర్.**

బీర్కూర్ మండలంలో ఆదివారం రోజు నిర్వహించే ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని లయన్స్ క్లబ్ అధ్యక్షుడు మేకల గాలయ్య తెలిపాడు. చెవి ,ముక్కు ,గొంతు ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందని ఉదయం 9 గంటల నుండి రామాలయం ఎదురుగా ఉన్నటువంటి లయన్స్ క్లబ్ లో అందుబాటులో ఉంటుందని ఈ అవకాశాన్ని బీర్కూరు మండల ప్రజలు పెద్ద ఎత్తున సద్వినియోగం చేసుకోవాల్సిందిగా ఆయన తెలిపారు.

## అమిత్ షా దిష్టిబొమ్మ దగ్ధం

**సూర్య మాక్లూర్**



పార్లమెంట్ లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేస్తూ మాట్లాడిన కేంద్ర హెూంమంత్రి అమిత్ షా దేశ ప్రజలకు బహిరంగ క్షమాపణ చెప్పాలన్నారు. గురువారం మండలంలోని మాణిక్ భండారు చెక్క వద్ద మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు అమిత్ షా దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రవి ప్రకాష్,విండో చైర్మెన్ అశోక్,కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు,పాల్గొన్నారు.

## బీజెపి సంస్థాగత ఎన్నికలు బూత్ స్థాయి అధ్యక్షుల నియామకం

**సూర్య కామారెడ్డి**



కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి ఆదేశాల మేరకు కామారెడ్డి మున్సిపల్ పరిధిలోని కామారెడ్డి పట్టణం టెక్రియాల్ 40వ వార్డు బీజేపీ కార్యకర్తల సమావేశం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా సంస్థాగత మార్పుల్లో భాగంగా 255 బూత్ అధ్యక్షుడిగా కృష్ణారెడ్డి, 256 బూత్ అధ్యక్షుడిగా రమేష్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ కుంటా లక్ష్మారెడ్డి, బీజేపీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ మోటురి శ్రీకాంత్ లు బూత్ అధ్యక్షులని సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిజెపి కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బీసీ కులగణనపై బీజేపీ వైఖరి చెప్పాలి

**- బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను కలిసిన శాలివాహన ,అరెకటిక సంఘం నేతలు**

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిది**



బీసీ కులగణనపై తమ వైఖరి ఏంటో బీజేపీ పార్టీ చెప్పాలని బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ బీసీలకు ఇచ్చిన హామీలు, కామారెడ్డి డిక్లరేషన్ అమలుపై కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బీజేపీ పార్టీ ఎందుకు నిలదీయడం లేదని ప్రశ్నించారు. బీసీలంటే బీజేపీ పార్టీకి లెక్కలేదా అని అడిగారు. గురువారం నాడు కుమ్మరి సంఘం నేతలు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను తన నివాసంలో కలిశారు. బీసీలు, ముఖ్యంగా కులవృత్తుల వారు ఎదుర్కొంటున్న సమస్యలను వారు ఎమ్మెల్సీ కవిత దృష్టికి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ... బీసీలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని స్పష్టం చేశారు. కేసీఆర్ కులవృత్తులకు అన్ని విధాలా మద్ధతిచ్చారని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం కులవృత్తులను కుదేలు చేస్తోందని మండిపడ్డారు. ముఖ్యంగా బీసీల సంక్షేమాన్ని, అభివృద్ధిని కాంగ్రెస్ ప్రభుత్వం గాలికొదిలేసిందని ధ్వజమెత్తారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని ఇచ్చిన హామీను కాంగ్రెస్ ప్రభుత్వం విస్మరిస్తున్నా... బీజేపీ స్పందించకపోవడం శోచనీయమన్నారు. బీసీలు ఎంపీటీసీలు, జడ్పీటీసీలు, సర్పంచ్ లు అవ్వడం బీజేపీ పార్టీకి ఇష్టం లేదా అని ప్రశ్నించారు. బీసీ కులగణన విషయంలో ప్రభుత్వం తాత్సారం చేయడం సరికాదని సూచించారు. దేశవ్యాప్తంగా కులగణనకు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం చట్టం తీసుకొస్తే అన్ని రాష్ట్రాల్లో కులగణన జరుగుతుందని, కానీ కేంద్రం ఆ దిశగా అడుగులు వేయకపోవడం అంటే బీసీలపై ప్రేమ లేనట్లే మనం అర్థం చేసుకోవాలని అభిప్రాయపడ్డారు. ఈ సమావేశంలో యునైటెడ్ ఫులే ఫ్రంట్ నాయకులు బొల్ల శివ శంకర్, తెలంగాణ రాష్ట్ర శాలివాన సంఘ నాయకులు దుగుంట్ల నరేష్, నిమ్మలూరి శ్రీనివాస్ , రేపాక రాంబాబు, రావులకోల్ ఎన్ మరియు తెలంగాణ రాష్ట్ర ఆరెకటిక సంఘం నాయకులు హకీంకారి సురేందర్, జి. కే జహంగీర్, జీ. కే పరమేశ్వర్, ఏ వెంకటేశ్వర్, జి. కే అఖిల బాయి పాల్గొన్నారు

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన వడ్డేపల్లి సుభాష్ రెడ్డి

**సూర్య నాగిరెడ్డి పేట్ 01**



మండలంలోని పోచారం గ్రామానికి చెందిన టేకులపల్లి శ్రీనివాస్ రెడ్డి రైతు ఇటీవల గుండెపోటుతో మరణించారు. స్థానిక నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు వడ్డేపల్లి సుభాష్ రెడ్డి సోమవారం పోచారం గ్రామానికి చేరుకొని మృతుడు శ్రీనివాస్ రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. మనోధైర్యంతో ముందుకు సాగాలని కుటుంబ సభ్యులను ధైర్యం నింపారు.

## ప్రమాదవశత్తు చెరువులో పడి ఒకరి మృతి

**సూర్య రెంజల్**



మండల కేంద్రంలోని పెద్ద చెరువులో ప్రమాదవశాత్తు పడి ఒకరు మృతి చెందినట్లు ఎస్సై సాయన్న తెలిపారు. ఆయన కథనం మేరకు వివరాల్లోకి వెళ్తే రెంజల్ గ్రామానికి చెందిన తూర్పు రాజు(40)సంవత్సరాల అనే వ్యక్తి ప్రమాదవశాత్తు పెద్ద చెరువులో కాలుజారిపడి మృతి చెందినట్లు స్థానికుల సమాచారం మరియు మృతుడి భార్య తూర్పు రూప ఫిర్యాదు మేరకు సంఘటన స్థలానికి వెళ్లి జాలరచేత గాలించి మృత దేహాన్ని బయటకు తీసినట్లు ఎస్సై తెలిపారు. మృతుడు గ్రామానికి చెందిన ఒకరి దగ్గర పశువుల కాపరిగా పనిచేస్తున్నాడని మృతుడి భార్య తెలిపినట్లు ఎస్సై పేర్కొన్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం బోధన్ వేరే ఆసుపత్రికి తరలించినట్లు ఎస్సై తెలిపారు.

## జన్మదిన వేడుకల్లో పాల్గొన్న రూరల్ ఎమ్మెల్యే

**సూర్య నిజామాబాద్ రూరల్:**

ఇందల్వాయి మండల అధ్యక్షుడు నవీన్ గౌడ్ జన్మదిన వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు నిజామాబాద్ రూరల్ క్యాంప్ కార్యాలయంలో నవీన్ గౌడ్ జన్మదిన వేడుకలు జరుపుకోవాలని ఈ కార్యక్రమానికి రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతి రెడ్డి పాల్గొని నవీన్ కు సన్మానించి కేక్ కట్ చేసి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎమ్మెల్యేతో పాటు మండల నాయకులు పాల్గొన్నారు.